8వ పాఠం ఆగష్టు 15-21

# యేసు వలె సువార్త పరిచర్య చేయుట

## సబ్బాతు మధ్యాహ్నము ఆగష్టు 15

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : మత్తయి 5:13,14; ఫిలిప్పీ 2:15; మార్కు 12:34; ఎఫెసి 4:15; మత్త 4:26-25; 25:31-46.**

**కంఠతవచనం : "ఆయన సమూహములను చూచి, వారు కాపరిలేని గొఱ్ఱెలవలె విసికి చెదరియున్నందున వారి మీద కనికరపడి" (మత్తయి 9:36).**

యేసు మనః పూర్వకముగా ప్రజల యెడల జాగ్రత్త వహించేవాడు. ఆయన యొక్క సొంత అవసరములకన్నా ప్రజల యొక్క అవసరములను గూర్చి మరియు సంబంధములను గూర్చి ఆయన ఎక్కువ ఆసక్తిని కనుపర్చేవాడు. ఆయనది ప్రేమతో, కరుణతో కూడిన ఒక సువార్త పరిచర్యగా ఉండెడిది. ఆయన చుట్టూ ఉన్న ప్రజల యొక్క భౌతిక, మానసిక మరియు భావావేశమునకు సంబంధించిన అవసరములను తీర్చుట వలన ఆయన బోధించే ఆధ్యాత్మిక సత్యములకు వారి హృదయములు తెరవబడేవి. ఆయన కుష్టు రోగులను స్వస్థపరచెను. గుడ్డి వాని కన్నులు తెరచెను. చెవిటివానిని బాగు చేసెను. దురాత్మల చేత పీడింపబడుచున్న వానిని వాటి బారి నుండి విడిపించెను. ఆకలిగా ఉన్న వారికి ఆహారము పంచి పెట్టెను. అవసరములో ఉన్న వారిని సంరక్షించెను. హృదయములను తట్టేవాడు మరియు ఇవన్ని చేయుట ద్వారా జీవితములు మార్చబడేవి.

ప్రజల యెడల ఆయన చిత్తశుద్ధితో వ్యవహరించుట వలన ఆయన బోధించిన ఆధ్యాత్మిక సత్యములను స్వీకరించుటకు వారు సంసిద్ధులయ్యేవారు. ప్రజల యొద్దకు వెళ్ళే ప్రయత్నములో క్రీస్తు అనుసరించిన పద్ధతులను అనుసరించుట వలననే నిజమైన విజయము లభించును. ప్రజల యొక్క బాగోగులను కోరుకొనేవిగా రక్షకుడు ప్రజలతో కలిసిపోయి వారి అవసరములను బట్టి వారికి పరిచర్య చేయుచు వారి యొక్క నమ్మకమును పొందగలిగేవాడు. అటు తరువాత వారిని "నన్ను వెంబడించుడి అని వారిని ఆహ్వానించేవాడు" -ఎలెన్ జి వైట్, స్వస్థత సువార్త పరిచర్య పుట 143.

లోకములో సువార్తను ప్రకటించుట ఎంత అవసరమో అదే రీతిలో దానిని జీవిస్తూ బోధించడము కూడా అంతే అవసరమని యేసు తన సేవలో గుర్తించెను. క్రీస్తును పోలిన జీవితమును కలిగియుండి ఇతరులకు మంచి చేయాలనే నిబద్ధతతో సువార్త పరిచర్య చేసిన యెడల అది ఒక శక్తివంతమైన సాక్ష్యముగా నిలుచుటయే కాకుండా మనము ఇచ్చే సాక్ష్యము యెడల విశ్వసనీయత లేక నమ్మకము ఏర్పడుతుంది.

-ఆగష్టు 22, సబ్బాతుదినమున ఈ పాఠము అధ్యయనము చేయుటకు ఈ వారమంతయు సిద్ధపడుడి.

## ఆదివారం ఆగష్టు 16

### ప్రజల యెడల యేసు వైఖరి

యేసు ఎల్లప్పుడు ఇతరులలోని మంచిని చూచేవాడు. ఆయన వారిలో నుండి ఉత్తమమైన దాని బయటకు తీసేవాడు. ఆయన ఈ లోకములో జీవించిన కాలములో ఆనాటి

మతనాయకులు యేసును చూచి ఇతడు పాపులను చేర్చుకొని వారితో కూడా బోజనము చేయుచున్నాడని “ఆయనను గూర్చి విమర్శించేవారు. ఆయన దైవ భక్తిలేని వారితో సహనము కలిగియుంటున్నాడని వారి యొక్క ఆందోళనను వ్యక్తపర్చేవారు. వారి ఉద్దేశము ప్రకారము మతము అంటే కలిసి మెలిసి యుండుట కన్నా ఒకరి కొరకు వేరువేరుగా ఉండుటయే దైవ భక్తికి నిదర్శనమని భావించేవారు. అందుకు యేసు మారుమనస్సు పొందునట్లు నేను పాపులను పిలువ వచ్చితిని గాని నీతిమంతులను పిలువరాలేదు. (మత్తయి 9:13) అని చెప్పినప్పుడు వారు ఆశ్చర్యము చెందారు.

“తప్పించుకోవడమనునది శాస్త్రులు, పరిసయ్యులు మరియు సద్దూకయ్యులు యొక్క మత విధానమైయున్నది. పాపముతో మలినము కాకుండునట్లు తప్పించుకొనుటకు నీవు చేయగలిగిన దంతయుచేయి” అని వారు ఆలోచించేవారు. యేసు, పాప మలినము లేనివాడై యుండి కూడా ఇతరుల నుండి తప్పించుకొనకుండా వారిని విమోచించు నిమిత్తమై ఒక పాము పుట్ట వంటి లోకములోనికి ఆయన దూకియున్నాడు. ఆయన” లోకమునకు వెలుగైయున్నాడు” (యోహాను 8:12).

**మత్తయి 5:13,14 చదువుడి. యేసు తన అనుచరులను గూర్చి వివరించుటకు ఏ రెండు ఉదాహరణలను ఆయన ఉపయోగించాడు? ఎందుకు ఆ నిర్దిష్టమైన ఉదాహరణలను ఆయన ఉపయోగించాడని నీవు అనుకొనుచున్నావు?**

ప్రాచీన ప్రపంచములో “ఉప్పు” చాలా ప్రాధాన్యత కలిగిన మూలాధార పదార్ధములలో ఒకటిగా గుర్తింపు పొందింది. అది చాలా విలువైన పదార్ధముగా పరిగణించబడింది. మరియు కొన్ని సమయాలలో రోమా సైనిక దళాలు ఉప్పును నగదు (డబ్బు)గా వాడుకునేవారు. అది గొప్ప సంపదకు చిహ్నముగా ఉండెడిది. ఆహార పదార్ధములకు అది రుచిని కల్పిస్తుంది. మరియు భద్రపరుచుటకు ఉపయోగపడుతుంది. యేసు తన అనుచరులను ఉప్పుతో పోల్చినపుడు ఈ లోకము యొక్క నిజమైన సంపద ప్రపంచములోని గొప్ప అధికారము కలిగినవారు మరియు ధనవంతులైన ప్రజలు కాదు, అని ఆయన నిజముగానే చెప్పుచున్నాడు. ఈ లోకములో దేవుని రాజ్యమును గూర్చి మార్పును చూపించగలిగే సమర్పించుకున్న క్రైస్తవులు నిజమైన సంపదయైయున్నారని దాని భావమైయున్నది. వారు ప్రేమతో చేసే నిస్వార్ధ సేవలు ఈ లోకములో ఉన్న మంచితనమును కాపాడుతూ ఆ వాతావరణమును అందరూ ఆస్వాదించేదిగా భద్రపరుస్తుంది.

మత్తయి 5:14లో యేసు పేర్కొనిన రెండవ ఉదాహరణ “లోకమునకు వెలుగైయున్నారు” అనునది. వెలుగు చీకటిని తప్పించుకొనదు. చీకటిలో అది ప్రకాశిస్తుంది. చీకటి నుండి వెలుగు వేరుపడదు. అది చీకటిలోనికి చొరబడుతుంది. చీకటిని వెలుగుగా చేస్తుంది. యేసు యొక్క అనుచరులు వారు నివసించుచున్న ఈ లోకములోని పట్టణాలలోను, నగరాలలోను, పల్లెటూళ్ళలోను మరియు వారి పరిసరాలలోను ఉన్న చీకటిలోనికి చొచ్చుకొనిపోయి దేవుని యొక్క మహిమతో వాటిని వెలుగుమయము చేయాలి.

**యోహాను 17:15-18లోని యేసు యొక్క మాటలను పరిశీలించి లోకము నుండి వేరుపడటము మరియు లోకము నుండి తప్పించుకోవడము అనే భావములను మనము ఏవిధముగా అర్ధము చేసుకోవాలి? ఈ రెండు భావములు సమానమేనా? ఆయన అనుచరులు ఈ లోకములో ఉంటారు గాని ఈ లోకమునకు చెందినవారు కాదని యేసు ప్రార్ధించుటలో ఉన్న అర్ధము ఏమిటి? దీనిని మనము ఏవిధముగా చేయగలము?**

సోమవారం ఆగష్టు 17

## ప్రజలకు యేసు యొక్క ఆదరణ

ప్రజలలో ఉన్న ఉత్తమమైన దానిని వెలుపలకు తీసుకొని రావడమే యేసు యొక్క గురియైయున్నది. పరిస్థితుల ప్రభావము వలన ఆయనకు వ్యతిరేకముగా సవాళ్ళు ఎదురవుచున్నను ఆయన చాలా కటాక్షముతో వాటికి స్పందించేవాడు. లూకా సువార్త ప్రకారము జన సమూహములు "ఆయన నోట నుండి వచ్చిన దయగల మాటలకు వారు ఆశ్చర్యపడిరి" (లూకా 4:22). అదే సందర్భములో యోహాను సువార్త ఆయనను గూర్చి వ్రాస్తూ "కృపయు, సత్యమును యేసు ద్వారా కలిగెను" (యోహాను 1:17) అని చెప్పెను. ఆయన ప్రజల యొద్దకు పోరాటమునకు ఉపయోగపడే ఆయుధాలేమియు లేకుండా వారి క్షేమము కోరినవాడై ఎల్లపుడు సహాయకారిగా ఉండేవాడు. ఆయన దయగల్గిన మాటలు వారి హృదయాలు స్పందించేవిధముగా తట్టుట వలన వారు ఆయనను వెంబడించేవారు.

**మత్తయి 8:5-10; మార్కు 12:34 చదువుడి. ఇద్దరు విభిన్నమైన వ్యక్తులతో అనగా ఒకరు ఒక రోమా శతాధిపతి మరియు ఇంకొకరు యూదులకు చెందిన ఒక శాస్త్రి వీరిద్దరితో నిరీక్షణను కలిగించే ఏ మాటలను యేసు పలికెను?**

---------------------------------------------

---------------------------------------------

ఒక రోమా సైనికాధికారితో యేసు విప్లవాత్మకమైన రీతిలో మాట్లాడెను. యేసు అతని గూర్చి తరువాత మాట్లాడుతూ "ఇశ్రాయేలులో ఎవనికైనను నేనింత విశ్వాసమున్నట్లు చూడలేదు" అని చెప్పినపుడు ఆ సైనికాధికారి ఎంత గొప్పగా తనను గూర్చి ఊహించుకొని యుంటాడో ఒకసారి ఆలోచించండి. అదే విధముగా యూదులలోని ఒక శాస్త్రిని గూర్చి "నీవు దేవుని రాజ్యమునకు దూరముగ లేవని అతనితో చెప్పెను" ఆ విధముగా ప్రజలలో ఉన్న మంచిగుణాలను బయటకు తీసుకొని రాగలిగే సామర్థ్యం యేసు కలిగియున్నాడు. సువార్త కొరకు హృదయాలను తెరవగలిగే ఒక ప్రశంస ఎంతగా పనిచేస్తుందో ఇక్కడ చూడవచ్చును. మీ చుట్టూ ఉన్న ప్రజలలో ఉన్న మంచిని చూడటానికి ప్రయత్నించండి. ఆ విషయములో మీరు వారిని మెచ్చుకుంటున్నట్లు వారికి తెలిపే విధముగా ప్రవర్తించండి.

**యెషయా 42:3; కొలస్సె 4:5,6; ఎఫెసి 4:15లను పోల్చి చూడండి. ఇతరులతో మన విశ్వాసమును పంచుకొనవలసిన విషయములో మన సంబంధమును వారితో కొనసాగించే విషయములోను ఏ ప్రాముఖ్యమైన సిద్ధాంతములను గూర్చి ఈ వాక్యాలు మనకు బోధిస్తున్నవి?**

---------------------------------------------

---------------------------------------------

మన మాటలు ప్రోత్సాహకరముగాను మరియు కరుణతో నిండియున్నపుడు అది ఇతరుల జీవితాల మీద ఒక అనుకూలమైన ప్రభావమును చూపిస్తాయి. ప్రవక్తయైన యెషయా యేసును గూర్చి కొన్ని మాటలను బయలుపరుస్తూ "నలిగినరెల్లును అతడు విరువడు. మనమకలాడుచున్న జనపనార ఒత్తిని ఆర్పడు" అని చెప్పెను. ఇంకొక విధముగా చెప్పాలంటే విశ్వాసములోనికి వచ్చే వారిని అనవసరముగా గాయపర్చకుండా ఆయన జాగ్రత్తవహిస్తాడు లేక వారి హృదయములో కొద్దిగా నివురుకప్పిన నిప్పులా ఉన్న వారి విశ్వాసాన్ని ఎట్టి పరిస్థితులలోను ఆర్పడని ఈ వాక్యాలు బోధిస్తున్నాయి.

**మనము చెప్పే దానికి ఎందుకంత ప్రాధాన్యత ఉన్నది? "సత్యము ఎన్నటికి సత్యమే ప్రజలు దానిని అంగీకరించాలి లేక విడిచి పెట్టాలి" అనే ఈ వాక్యమునకు మీరు ఏవిధముగా స్పందిస్తారు? ఈ నిజమైన వాక్యములో ఉన్న తప్పు ఏమిటి?**

మంగళవారం ఆగష్టు 18

## యేసు యొక్క స్వస్థత పరిచర్య : భాగము 1

మన ప్రభువైన యేసు చేసిన సువార్త పరిచర్యలో ఉపన్యాసములను కంఠస్తం చేయుట మరియు ఏదో పాత ప్రసంగాలనే సమర్పించడమనే పద్ధతికి మించి యుండెడిది. దానిలో జీవమున్నట్లు అది ఉత్తమమైనదిగాను హుషారైనదిగాను మరియు క్రియాశీలముగా నుండెడిది. భౌతికమైన, మానసికమైన, భావావేశ పూరితమైన మరియు ఆత్మీయ సంబంధమైన అనేక అవసరములు కలిగిన ప్రజలతో మనము రోజూ కలుసుకొనుచు స్నేహముగా ఉంటాము. ఒంటరిగా ఉన్న వారి యెడలను మరియు కొందరి ఆనందములలోను, ఆశలలోను మరియు కలలోను మన ఆసక్తిని చూపించినప్పుడు క్రీస్తు మన ద్వారా వారి అవసరాలను తీర్చుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉంటాడు.

యేసు తన సువార్త పరిచర్యలో అవసరమైన చోట ప్రజలను తాకి లేక వారిని ముట్టుకొని వారి అవసరాలు తీర్చేవాడు. ఆవిధముగా వారి అంతరంగములో ఉన్న అవసరములను గూర్చి కూడా ఆయన జాగ్రత్త చూపించేవాడు. అటువంటి అవసరమున్నవారు, వారంతటవారే సమస్యను పరిష్కరించుకొనలేరని వారికి తెలుసు. అటువంటి వారు వారిపై ప్రత్యేక దృష్టిని కోరుకుంటారు. అది పొగ పీల్చుట మానివేయాలనుకోవడం లేక ఒత్తిడిని తగ్గించుకోవాలనుకోవడం, గృహము లేకపోవడం లేక వైద్య సదుపాయం కొరకు ఎదురుచూడడం మరియు వివాహము లేక కుటుంబ విషయములో వారికి సలహాలు ఇచ్చే వారి కొరకు ఎదురుచూడడం వంటివి ఎన్నో ప్రజల అవసరాలలో భాగమైయుంటాయి.

అన్నిటికన్నా ముఖ్యముగా దేవునితో వ్యక్తిగత సంబంధమును కలిగియుండి వారి జీవితానికి శాశ్వతమైన ప్రాధాన్యత ఉందనే వాస్తవమును గ్రహించడము వారికి ఎంతైనా అవసరముంది. పతనమైన ఈ లోకములో దేవునితో తిరిగి బాంధవ్యమును నెలకొల్పుకోవడము మనకున్న అవసరాలలో చివరిది. మరియు అంత్యంత అవసరమైయున్నది?

**మత్తయి 9:1-7లో పక్షవాయువుతో మంచము పట్టియున్న వానిని గూర్చియు మార్కు 5:25-34లో రక్త స్రావముతో బాధపడుచున్న స్త్రీని గూర్చియు చదవండి. యేసు శారీరక రుగ్మతలను స్వస్థపర్చేటపుడు చివరిగా ప్రతివారు దేవునితో తెగిపోయిన సంబంధమును తిరిగి నెలకొల్పుకోవడం కూడా అత్యంత అవసరమైయున్నదనే విషయముతో జత చేయబడి యున్నదని ఈ రెండు వృత్తాంతాలు బోధిస్తున్నట్లు ఏ సూచనలు మనకు అందులో కనిపిస్తున్నాయి.**

---------------------------------------------

---------------------------------------------

క్రీస్తు యొక్క స్వస్థత సువార్త పరిచర్యలు ప్రజలు భౌతికమైన మరియు భావావేశ పూరితమైన స్వస్థతను అనుభవించడముతో పాటు పాప ప్రభావము వలన భిన్నమైన సంపూర్ణ ఆరోగ్యకరమైన బాంధవ్యాలను కూడా తిరిగి వారు పొందాలని యేసు ఆశపడుచున్నాడు. ఒకరు ఆధ్యాత్మికముగా స్వస్థపడని యెడల వారికి కలిగే శారీరక స్వస్థత అసంపూర్ణమైనదిగా

క్రీస్తు భావించేవాడు. దేవుని ప్రేమ గనుక శారీరకముగా స్వస్థపర్చబడాలనే ప్రేరణ కలిగించినయెడల ఒకరు తన జీవితమును పరిపూర్ణమైన ఆధ్యాత్మిక విలువలతో కూడిన జీవితమును అనుభవించాలనే కోరికను అదే ప్రేమ పుట్టిస్తుంది. అది శాశ్వతానందమునకు నడిపిస్తుంది. యేసు ఎవరిని స్వస్థపర్చినను వారు చివరికి అది శాశ్వతానందమునకు నడిపిస్తుంది. యేసు ఎవరిని స్వస్థపర్చినను వారు చివరికి మరణించి యున్నారు కదా? అందుచేత శరీరముతోపాటు ఆధ్యాత్మిక స్వస్థత అనుగ్రహించడం ఆయన సేవ యొక్క గురియై యున్నది. అందులో సందేహించవలసినది ఏముంది? మన సమాజములోని ప్రజల యొక్క అవసరాలను తీర్చే విషయములో మన సంఘము ఎటువంటి చొరవ చూపించగలదు? నిజముగా ప్రజల అవసరాలను తీర్చే విషయములో చిత్తశుద్ధి ఉందని వారికి ఎట్లు చేసి చూపించగలము? ప్రజల జీవితంలో నిజమైన మార్పును తీసుకొని వచ్చుటకు మీ సంఘము ఏమి చేస్తుంది?

బుధవారం ఆగష్టు 19

## యేసు యొక్క స్వస్థత పరిచర్య : భాగము 2

**మత్తయి 4:23-25; 9:35 చదువుడి. క్రీస్తు యొక్క సువార్త పరిచర్యను ఆధారముగా ఏ మూడు అంచెల విధానమును ఆయన అవలంబించెను? ప్రజల అవసరములను ఆయన ఏవిధంగా తీర్చగలిగేవాడు? ఆయన చర్యలు వారి జీవితము మీద ఎటువంటి ప్రభావమును చూపించేవి?**

-----------------------------------------------

-----------------------------------------------

యేసు బోధించుట, ఉపదేశించుట మరియు స్వస్థపర్చుట అనే మూడుంచెల విధానమును ఆయన సువార్త పరిచర్యలో అనుసరించేవాడు. అర్ధవంతమైన మరియు ప్రయోజనకారిగా ఉండునట్లు నిత్యజీవమునకు సంబంధించిన సూత్రములను వారి జీవితాలలో అనుసరించునట్లు ఆయన వాటిని పంచుకొనేవాడు. ఆయన ఈవిధంగా చెప్పాడు "గొఱ్ఱెలకు జీవము కలుగునట్లు అది సమృద్ధిగా కలుగునట్లు నేను వచ్చితినని మీతో నిశ్చయముగానే చెప్పుచున్నాను" (యోహాను 10:10). ఆయన కృప సమృద్ధిగా లభ్యమగుచున్నట్లు ఆయన పరిచర్య బయలుపర్చేది. ఇపుడు నిరంతరము మన జీవితాలు సమృద్ధితో గడిచిపోవునట్లు మనకు సమర్ధతను అనుగ్రహించుటకు యేసు వచ్చెను.

**మార్కు 1:32-39 చదువుడి. యేసు దినమంతయు రోగులను స్వస్థపరచుచు దురాత్మలను వెళ్ళగొడుతూ తన సేవలో గడిపేవాడు. ప్రార్ధనలో కొంత సమయము గడిపిన తరువాత మరుసటి ఉదయాన్నే జన సమూహాలు స్వస్థత పొందగోరి ఆయన కొరకు పెందలకడనే ఎదురు చూస్తున్నారు. ఆయన నగరానికి వెళ్ళి ఎందుకు వారిని స్వస్థపర్చలేదు. మార్కు 1:38,39 పరిశీలించండి.**

-----------------------------------------------

-----------------------------------------------

ఇక్కడ చూపించబోయే సంఘటన అంతరదృష్టికి సంబంధించినదై యున్నది. అంతకుముందు రోజు యేసు జన సమూహాల మధ్య స్వస్థత కార్యక్రమాలు ముగించిన తరువాత ఇంకను అనేకులు స్వస్థత పొందుటకు వేచియుండగా, ఆ సమూహాలను ఆయన విడిచి వేరే ప్రాంతానికి వెళ్ళిపోయెను. ఆ విషయంలో ఆయన ఇచ్చిన వివరణ ఏమంటే ఆయన సువార్త వర్తమానమును ఉపదేశించుటకు ఈ లోకానికి వచ్చెనని చెప్పెను. యేసు కేవలము కొన్ని

అద్భుత కార్యాలను చేయుటకు రాలేదు. ఆయన దేవుని కుమారుడైయుండి విమోచన మునను(గహించుట కొరకు ఆయన సేవా కార్య(క్రమాల యొక్క ఉద్దేశమైయున్నది. శారీరకమైన రోగములు బాగుపర్చే పరిచర్యతో తన కార్యభారము ముడిపడి యుందనే ఆలోచను ఆయన (ప్రక్కనపెట్టి ఆయన అను(గహించనైయున్న నిత్యజీవము అనే వరమును (ప్రజలు స్వీకరించే వారుగా తర్ఫీదు పొందాలని ఆశించాడు. ఈ భూమి మీదికి ఆయన వచ్చిన ఉద్దేశమును ఈ మాటల ద్వారా వివరించాడు. "నశించిన దానిని వెదకి రక్షించుట మనుష్యకుమారుడు వచ్చెనని అతనితో చెప్పెను" (లూకా 19:10). ఆయన చేసిన (ప్రతి స్వస్థతా (క్రియ దేవుని యొక్క స్వభావమును బయలుపర్చుటకును, వేదనల నుండి ఉపశమనం అందించుటకును, నిత్యజీవమును అను(గహించుటకు అవకాశముగా భావించాడు.

**నీవు అనారోగ్యముతో బాధపడుచు, పేదరికముతో జీవిస్తూ ఉన్న యెడల యేసు అను(గహించే సమృద్ధి జీవితాన్ని జీవించుటకు వీలవుతుందా? స్వస్థత మా(త్రమే కాకుండా యేసు ఇంకా లోతైన మేలును (ప్రజలకు అందించాడా? (ప్రజలకు శారీరకమైన మరియు భావావేశపూరితమైన అవసరాలను తీర్చుటతో పాటు ఆధ్యాత్మిక సత్యాలను(గహించుటకు ఏ ఆచరణాత్మకమైన పద్ధతులను అనుసరించి మనము (ప్రజలను నడిపించగలము?**

## గురువారం ఆగస్టు 20

## యేసుకు సంబంధించిన ప్రధానమైన విషయము

మత్తయి 24లో యేసు తన శిష్యులకు యిచ్చిన వర్తమానములో యెరూషలేము కూల్చి వేయబడుతుంది అనే విషయాన్ని కూడా కలిపి వివరిస్తున్నాడు. ఆయన తిరిగి రెండవసారి వచ్చే నాటికి ముందు దినాలలో సంభవించబోవు పరిస్థితులను వివరించే మూడు ఉపమానములను గూర్చి 25లో పేర్కొనడం జరిగింది. యేసు యొక్క రెండవ రాకడ కొరకు ఎదురుచూచుచున్న (ప్రజల యొక్క లక్షణాలను ఆ ఉపమానములు పేర్కొనుచున్నవి. పది మంది కన్యకల ఉపమానము, యధార్థమైన వాస్తవముగ ఆత్మ చేత నింపబడిన జీవితాల యొక్క (ప్రాధాన్యతను గూర్చి నొక్కి పలుకుచున్నవి. పది తలాంతుల గూర్చి వివరించే ఉపమానము దేవుడిచ్చిన వరములను విశ్వాసముతో వాటిని ఉపయోగించవలసిన అవసరమును గూర్చి అది మాట్లాడుచున్నది. గొఱ్ఱెలు మరియు మేకలకు సంబంధించిన ఉపమానము అనుదినము ఎవరి జీవితములను దేవుడు మనకు పరిచయము చేస్తాడో వారి అవసరాలను తీర్చుట నిజమైన (క్రైస్తవ సువార్త పరిచర్యయై యున్నదని గుర్తు చేస్తున్నది.

**మత్తయి 25:31-46 చదువుడి. యదార్ధమైన (క్రైస్తవ్యమును యేసు ఎట్లు వివరిస్తున్నాడు? ఈ వాక్యాలు (ప్రకటించుచున్నట్లుగా వాటిలో పేర్కొనబడిన సేవా విభాగముల పట్టీని తయారు చేయండి.**

-----------------------------------------------

-----------------------------------------------

(ప్రజల యొక్క యదార్థమైన భౌతికావసరములను తీర్చవలసిన అవసరము ఉన్నదని ఈ ఉపమానము మాట్లాడుచున్నను, ఈ వృత్తాంతములో ఉన్న వేరొక కోణమును నిర్లక్ష్యము చేయకూడదు. ఇందులో వేరొక విషయము దాగియుండుట సాధ్యమేనా? మనుష్యులకు, యేసునందు కలిగిన ఆకలి మరియు దాహము తీర్చబడి సంతృప్తి చెందాలనే ఆశ రహస్యముగా ఉన్నది. (యోహాను 6:35; 4:13, 14). (క్రీస్తునందు మన నిజమైన గుర్తింపును

కనుగొనేవరకు మనందరము ఒక గృహము కొరకు ఆశతో ఎదురుచూచుచున్న అపరిచితులముగా యున్నాము. (ఎఫెసి 2:12,13,19) ఆయన నీతివస్త్రముతో కప్పబడువరకు మనము ఆత్మీయముగా దిగంబరులము (ప్రకటన 3:18; 19:7,8).

పాతనిబంధన ప్రవక్తలు తరచుగా మానవుని యొక్క స్థితిని గూర్చి వివరిస్తూ అది "ఘోరమైన వ్యాధి కలిగిందని చెప్పియున్నారు" (యెషయా 1:5; యిర్మియా 30:12-15) పాపమనే వ్యాధి మరణమును కలుగజేయును. అయితే దానికి అవసరమైన చికిత్సను ప్రవక్త సూచించుచున్నాడు. ''వారు-ఎవరును లక్ష్య పెట్టని సియోననియు, వెలివేయబడినదనియు నీకు పేరు పెట్టుచున్నారు. అయితే నేను నీకు ఆరోగ్యము కలుగజేసెదను నీ గాయములను మాన్పెదను" అని చెప్పెను (యిర్మియా 30:17). మన ఆత్మలకు ప్రాణహాని కలిగించే రోగమునకు కేవలం యేసు మాత్రమే మన చికిత్సయైయున్నాడు.

మన పరిసరాలలో ఉన్న వారి శారీరక అవసరాలను తీర్చవలసిన బాధ్యత మన మీద ఉందని గొఱ్ఱెలు మరియు మేకలను గూర్చిన ఉపమానము హెచ్చరిస్తుంది. అయితే ఆ ఉపమానమంతటితో ఆగిపోవుటలేదు. ఇంకా లోతైన విషయమేదో ఒకటి అందులో ఉందని గ్రహించవలసియున్నాము. అది ఆత్మ యొక్క లోతైన అవసరములను తీర్చగలిగే ఒక క్రీస్తు యొక్క వృత్తాంతమైయున్నది. మరియు మన పరిసరాలలో ఉన్న ప్రజలకు ఆయనతో కలిసి సేవ చేయుటకు పిలువబడితిమని తెలియజేసే ఒక ఆహ్వానము అందులో ఉంది. కేవలము స్వార్థము కొరకే జీవిస్తూ ఇతరుల యొక్క భౌతిక, మానసిక, భావావేశపూరితమైన, ఆధ్యాత్మిక అవసరాలను తీర్చవలసిన బాధ్యతను నిర్లక్ష్యము చేసినచో నిత్య జీవాన్ని కోల్పోయే ప్రమాదముందేమో ఆలోచించు. ఆవిధంగా కాకుండా వారి జీవితావసరాలకు మించి ఇతరుల కొరకు ప్రయాసపడిన వారిని ప్రభువు కొనియాడుతూ వారిని నిత్యరాజ్యములోనికి ఆహ్వానించుచూ, స్వార్ధ ప్రయోజనముల కొరకే ప్రయాసపడి ఇతరులయెడల నిర్లక్ష్యముగా జీవించిన వారిని ప్రభువు శిక్షకు గురి చేయునని తెలియపర్చుట జరిగింది.

**శుక్రవారం** **ఆగష్టు 21**

## అదనపు అధ్యయనము

"ఎక్కువమందికి దేవునియందు విశ్వాసములేదు మరియు మానవునియందున్న నమ్మకము సన్నగిల్లిపోయింది. అయితే ఎవరైనా దయతో కూడిన కార్యములను చేసినను మరియు సహాయపడిన యెడల వాటిని బట్టి వారిని మెచ్చుకుంటారు. ఎటువంటి మేలు ఆశించకుండా, ప్రలోభాలకు గురి కాకుండా వారింటికి వచ్చి అక్కడున్న రోగులకు వైద్య సేవలందించి ఆకలిగొనిన వారికి ఆహారము పంచిపెట్టి, దిగంబరులుగ ఉన్న వారికి వస్త్రములు తొడిగించి, విచారములో ఉన్న వారిని ఓదార్చి మానవజాతియెడల ప్రేమ మరియు దయగలిగిన యేసువైపు వారిని నడిపించే సేవకుడే నిజమైన వర్తమానికుడు. అటువంటి వాని సేవకు ప్రజల హృదయాలు మేల్కొల్పబడును. కృతజ్ఞత భావము మొలకెత్తుతుంది. విశ్వాసము వెలిగింపబడుతుంది. దేవుడు వారిని సంరక్షిస్తుండం వారు నమ్ముతారు. దేవుని

వాక్యమును ప్రచురించేటప్పుడు ఆ వాక్యమును వినుటకు సిద్ధపడియుందురు" ఎలెన్ జి వైట్, స్వస్థత సువార్త సేవ, పుట 145.

నిస్వార్థమైన యేసు యొక్క సువార్త పరిచర్య ప్రజల హృదయాలనే తెరవగలిగేది. పక్షపాత ధోరణి తొలగిపోవుట వలన సువార్తను అంగీకరించే వాతావరణము సృష్టింపబడుతుంది. ప్రేమ ద్వారా ప్రజల అవసరాలను అంగీకరించే వాతావరణము సృష్టింపబడుతుంది. ప్రేమ ద్వారా ప్రజల అవసరాలను తీర్చగలిగేది క్రీస్తు దేహమైన సంఘము. ఆయన నామమును బట్టి సమాజములలో మార్పులు తీసుకొని వచ్చుటకు మనలను క్రీస్తు సమాజముల యొద్దకు పంపిస్తున్నాడు. ఈ లోక పరిస్థితులను బట్టి మనము కలుషితమైపోకుండా జాగ్రత్తలు తీసుకొనవలసియున్నది. ఎన్ని వ్యతిరేక పరిస్థితులు ఏర్పడినా ప్రజలు ఎక్కడున్నారో అక్కడికే వెళ్ళుట వలన వారు ఎక్కడ ఉండవలసియున్నారో అక్కడికి వారిని నడిపించవచ్చును.

**చర్చించుకొనుటకు ప్రశ్నలు**

1. పక్షపాత ధోరణి లేకుండా చేయుటకు క్రీస్తు యొక్క దయగల సువార్త పరిచర్య ఎందువలన శక్తివంతముగా పనిచేయుటకు దోహదపడును? మనము కూడా యేసువలె, నిస్వార్థ సేవను గనుక ప్రజల మధ్యన ప్రతిబింబింపచేయగలిగినచో మనము ఇచ్చే సాక్ష్యము ఎక్కువ కార్యసాధకముగా పనిచేయును.
2. ఏదో సందర్భములో నీవు చెప్పినది నిజమైన మరియు అవసరమైనదిగా ఉన్నప్పటికి, చెప్పే విధానము సరిగా లేకపోవుట వలన అనగా కోపముగానో లేక నిర్లక్ష్య ధోరణితోనో చెప్పియుండవచ్చును. ఆవిధముగా మరొకసారి చేయకుండా ఆ అనుభవము నీకేమి నేర్పినది?
3. ప్రజలందరు స్వస్థపర్చబడినను లేక మృతులలోనుండి లేపబడియున్నను చివరికి అందరు మరణించవలసిన వారై యున్నారు. దీనిని బట్టి మన పరిసర ప్రాంతములో ఉన్న ప్రజలకు ఏవిధముగా మనము సువార్త పరిచర్యను చేయవలసియున్నాము?
4. మీ ప్రాంతీయ సంఘము సమాజపరమైన ఎటువంటి సేవలను మీ ప్రాంతములో ప్రవేశ పెట్టగలదు? (ఇప్పుడు చేయుచున్నది కాకుండా).

❖❖❖